క్లుప్తంగా

దాతల సాయం అభినందనీయం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న శ్రీశైలం

కొత్తూరు: మండల పరిధిలోని ఎస్‌బీపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. గ్రామానికి చెందిన నాయకుడు కడాల శ్రీశైలం సోమవారం ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం ప్రకటించారు. ఈ మేరకు విరాళానికి సంబంధించిన చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

షాబాద్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.25లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీ రవీందర్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుండాల అశోక్, సీనియర్ నాయకులు రవీందర్, అస్మత్‌పాషా, దండె రాహుల్‌గుప్తా, తొంట వెంకటయ్య, కృష్ణ, జంగయ్య, రాములు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

మొయినాబాద్: మున్సిపాలిటీలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ ఖాజామొయిజుద్దీన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరుకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు సోమవారం కమిషనర్‌ను కలిసి పలు సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అన్ని వార్డుల్లో తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు కమిషనర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగెరి మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్‌లు అంద్రూ, శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ మెంబర్ మగ్బుల్ తదితరులు ఉన్నారు.

మజీద్ ఆవరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు



డ్రైనేజీ సమస్య విషయమై స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకట్రామ్

పహాడీషరీఫ్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మజీద్‌ల పరిసరాలలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్ బి.వెంకట్రామ్ తెలిపారు. ఎర్రకుంటలోని ఉమర్ ఫారూఖ్ మజీద్ వద్ద డ్రైనేజీ నుంచి మురుగునీరు పారుతున్న విషయమై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన సమస్యను స్వయంగా పరిశీలించారు. పక్కనే ఉన్న హోటల్ నుంచి మురుగునీరు, వ్యర్థాల పారబోత కారణంగానే డ్రైనేజీ పైప్ లైన్లు నిండి పూర్తిగా రోడ్లపైనే పారుతుందని స్థానికులు వివరించారు. పవిత్ర రంజాన్ మాసంలో మురుగునీటి నడుమ నడవాల్సి వస్తుందని తెలిపారు. హోటల్‌కు సంబంధించిన వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై పడేయరాదని నిర్వాహకులకు సూచించారు. మజీద్ ముందు రహదారి కూడా దెబ్బతిన్న దృష్ట్యా, వెంటనే మొరం పోసి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. సమీపంలో ఉన్న నాలా పైకప్పుపై అక్రమంగా ఏర్పాటు చేసిన చెప్పుల డబ్బాను తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల వసూలే లక్ష్యం

- పెరుగుతున్న ప్రభుత్వ శాఖల బకాయిలు
- వసూళ్లపై విద్యుత్‌శాఖ ప్రత్యేక దృష్టి
- మార్చిలోపు పూర్తిచేసేందుకు యత్నం



బిల్లులు వసూలు చేస్తున్న సిబ్బంది



కొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్

కొత్తూరు: మున్సిపాలిటీ, మండలంలో విద్యుత్ బిల్లుల బకాయిలు కోట్లలో పేరుకుపోయాయి. మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ సర్వీసులు మార్చి వరకు విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన బిల్లులు రూ.2కోట్లు బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వ శాఖలకు బిల్లులు చెల్లించాలని ట్రాన్స్‌కో అధికారులు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ చెల్లింపులో జాప్యం చేస్తున్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం సమీపిస్తుండడంతో ట్రాన్స్‌కో అధికారులు సాధ్యమైనంత మేర పెండింగ్ బిల్లుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

వసూళ్లపై ప్రత్యేక దృష్టి..

మండలంలో ఎక్కువగా ప్రభుత్వ శాఖల నుంచి విద్యుత్ శాఖకు పెద్దమొత్తంలో బిల్లుల బకాయిలు ఉన్నాయి. తాగునీటి సరఫరా రూ.1.23కోట్లు, వీధి దీపాలకు రూ.38.84లక్షల బిల్లులు ఆయా శాఖలు ట్రాన్స్‌కోకు చెల్లించాల్సి ఉంది. బిల్లుల చెల్లింపులపై ఆయా శాఖల అధికారులు ఆసక్తి చూపకపోవడం, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో క్రమంగా బిల్లులు పెద్దమొత్తంలో పేరుకుంటున్నాయి.

ఆర్థిక సంవత్సరం సమీపిస్తుండడంతో...

ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం సమీపిస్తుండడంతో ట్రాన్స్‌కో అధికారులు పెండింగ్ బిల్లుల వసూళ్లపై వేగం పెంచారు. ట్రాన్స్‌కో అధికారులు సైతం కేటగిరిల వారిగా పెండింగ్ బిల్లుల వివరాలను విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)కి సమర్పించింది. ఇందులో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ వంటి ప్రభుత్వ శాఖల బిల్లులే పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు.

కేటగిరీల వారీగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు

కేటగిరీ	సర్వీసులు	బకాయిలు (లక్షల్లో)
గృహాలు	11,467	55.37
వాణిజ్యం	2,151	40.76
పరిశ్రమలు	251	0
వ్యవసాయం	2,125	32.61
వీధి దీపాలు	76	38.84
తాగునీటి సరఫరా	70	123

నోటీసులు జారీ చేస్తున్నాం



పెద్ద మొత్తంలో బకాయిలు ఉన్న శాఖలకు బిల్లుల చెల్లింపు కోసం నోటీసులు జారీ చేస్తున్నాం. గృహ, వ్యవసాయ కేటగిరీల్లోని వారు చివరితేదీ వరకు బిల్లులు చెల్లించకుంటే వారికి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నాం. బిల్లులు చెల్లించిన తర్వాతే సరఫరాను పునరుద్ధరిస్తాం. వ్యాపారులు, రైతులు, ప్రజలు సకాలంలో బిల్లులు చెల్లించాలి.

– రమేశ్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ, కొత్తూరు

గ్రంథాలయాల్లో వసతుల కల్పనకు కృషి



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, గంథాలయ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గ్రంథాలయాన్ని సోమవారం వారు సందర్శించారు. అనంతరం గ్రంథాలయంలో పుస్తకాలను, పాఠకుల హాజరు పట్టికను పరిశీలించారు. గ్రంథాలయంలో ఉన్న సమస్యలను పాఠకులను అడిగి తెలుసుకోగా.. మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా శంకర్‌పల్లి గ్రంథాలయంలో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా మరిన్నీ పుస్తకాలను కొనుగోలు చేస్తామని, మౌలిక సదుపాయాలను సైతం ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేశ్, నాయకులు ప్రవీణ్, గోపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత



విద్యార్థులతో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు విశాల

కేశంపేట: విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, కేశంపేట, వేములనర్వ, నిర్దవెల్లి, కొత్తపేట, కాకునూర్, కొండారెడ్డిపల్లి, ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు పాటిగడ్డ గ్రామంలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు ఆమె పరీక్ష ప్యాడ్లను సోమవారం అందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సద్గురు వారణాసి రామయ్య ఉత్సవాలు ప్రారంభం

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో గల సద్గురు వారణాసి రామయ్య ఉత్సవాలు మూడురోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మొదటిరోజు సోమవారంవేదపండితులు, ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణాలతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో వివిధ ప్రాంతాలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

టీజీయూఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

కొత్తూరు: తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం కొత్తూరు, నందిగామ మండలాల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు థావుర్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు మండలాల గౌరవ అధ్యక్షుడిగా అంగూర్‌నాయక్, మండల అధ్యక్షుడిగా రాజునాయక్, ఉపాధ్యక్షుడిగా గోపినాయక్, ప్రధాన కార్యదర్శిగా దీప్తినాయక్, కోశాధికారిగా లింబ్యానాయక్‌తో పాటు మరికొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు నియామకపత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.

పది పరీక్షలపై అవగాహన

మహేశ్వరం: పరీక్షలు భయం లేకుండా నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మోటివేషనల్ ట్రైనర్ లింగరాజు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ఏవిధంగా రాయాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని పట్టుదలతో ముందుకెళ్తే జీవితంలో అనుకున్నది సాధించవచ్చన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్



మొయినాబాద్‌రూరల్: సైన్స్ నమూనాలను తిలకిస్తున్న పాఠశాల సిబ్బంది



కొందుర్గు: సైన్స్ నమూనాలను వివరిస్తున్న విద్యార్థులు

హెచ్‌ఎం ఆంజనేయులు

మొయినాబాద్‌రూరల్: విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగినప్పుడే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని హెచ్‌ఎం ఆంజనేయులు అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు శైలజ, అరుణమ్మ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ఉపాధ్యాయులు తిలకించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు

కొందుర్గు: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాత్ అన్నారు. సోమవారం కొందుర్గు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ బోధనోపకరణముల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన అంశాలను అర్థవంతంగా వివరించడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారావు, వీరేశం, దొరబాబు, దశరథం, నర్సింలు, శ్రీదేవి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

మొయినాబాద్: యువత ఉన్నత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని మేడిపల్లి మాజీ సర్పంచ్ నవీన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లిలో నిర్వహించిన కబడ్డీ ఛాంపియన్ ట్రోఫీ ఆదివారం రాత్రి ముగిసింది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కబడ్డీ జట్లు పాల్గొని పోటీపడగా మేడిపల్లి జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో వారు విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్

షాద్‌నగర్: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే ఫరూఖ్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మూడు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.43.50లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితోనే రూ.150కోట్లతో కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారని అన్నారు. అదేవిధంగా షాద్‌నగర్‌లో దాతల సహకారంతో సుమారు పది కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రఘునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, దంగు శ్రీనివాస్‌యాదవ్, అప్పి, శ్రీనివాస్, ముబారక్, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



షాద్‌నగర్: సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో రూ.18లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలన్నారు. పల్లెలను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులకుగాను ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం రేవంత్‌రెడ్డి నెరవేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సుజాత, లక్ష్మయ్య, సురేశ్‌గౌడ్, అశోక్, మల్లేశ్‌యాదవ్, రమేశ్‌గౌడ్, అంజయ్య, ప్రతాప్‌రెడ్డి, పకీర్‌భాషా, శ్రీధర్‌గౌడ్, దేవ, సురేశ్‌గౌడ్, గణేశ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, రామకృష్ణ, మంగలి మల్లేశ్, చాకలి కృష్ణ, సాయి, నాగేంద్ర, అఖిల్, చీపిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

- ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు
- ఎంపీడీఓ బన్సీలాల్



సమావేశంలో మాట్లాడుతున్న రవిచంద్రకుమార్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్‌ఆర్‌ఎస్)కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ బన్సీలాల్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా లేఅవుట్ చేసిన వెంచర్లలోని ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసేకునేందుకు ఎల్‌ఆర్‌ఎస్ కోసం గతంలో రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ల యజమానులు అర్హులన్నారు. అనధికారిక లేఅవుట్‌లలోని ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఈ నెల 31వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నవారు ప్రభుత్వ గడువులోపు ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకుంటే ఎల్‌ఆర్‌ఎస్ మొత్తం ఫీజులో 25శాతం రాయితీని ఇస్తుందన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీంకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని, లబ్ధిదారులు ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించిన మరిన్నీ వివరాలను తెలుసుకునేందుకు హెల్ప్ డెస్క్‌లోని 9030848632, 9440921275 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ నెల 31లోపు..

కేశంపేట: గతంలో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31లోపు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులో 25శాతం రాయితీని కల్పించిందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి మండల కేంద్రంలో హెల్ప్‌లైన్ పెట్టినట్టు ఆయన తెలిపారు. పూర్తి సమాచారం కోసం 8125209849ను సంప్రదించాలని ఆయన కోరారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి అవసరమైన సమాచారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ నివేదిత, ఎంపీఓ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొత్తూరు: ఖాళీ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో భాగంగా అందిస్తున్న రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2020లో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31లోగా మొత్తం నగదు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు.

ఎంపీఓకు ఘన సన్మానం



బదిలీపై వెళ్లిన ఎంపీఓ, అధికారులను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

కొందుర్గు: ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీఓ లాలయ్యను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బదిలీపై వచ్చి కొందుర్గులో విధులు చేపట్టిన సూపరింటెండెంట్ గణపతితో పాటు ఎంపీఓ విజయ్‌కుమార్‌పాల్, పంచాయతీరాజ్ ఏఈ మధుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎంపీడీఓ లక్ష్మిఅనురాధ మాట్లాడుతూ.. ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమేనని, విధుల్లో ఉన్న రోజుల్లో ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే ఉద్యోగి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాబయ్య, సురేఖ, అనురాధ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుంత.. చింత



పైపులైన్ లీకేజీతో ఏర్పడిన గుంత

చేవెళ్ల: మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో ఏర్పడిన గుంతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట రోడ్డు పక్కన ఆరురోజుల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ కారణంగా పెద్ద గుంత ఏర్పడింది. దీనిని మిషన్ భగీరథ అధికారులు అలాగే వదిలేశారు. ఏదైనా వాహనం కానీ, ప్రజలు నడుచుకుంటే వెళ్లి ఈ గుంతలో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే ఈ లీకేజీకి మరమ్మతులు చేసి గుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై మిషన్ భగీరథ అధికారి గీతస్రవంతిని వివరణ కోరగా.. అది గ్రిడ్ అధికారులు చూస్తారు వారికి తెలియజేశాను. వెంటనే సరిచేస్తారని తెలిపారు.